మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :153 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 30-10-2024 పేజీలు :4 వెల : 2రూ


## దేవుళ్లపై ఒట్లు వేసి హామీలు మరిచారు.




నమస్తే హైదరాబాద్ : వనపర్తి: అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హెచ్చరించారు. తెలంగాణలో కొత్తపథకాలు అటుంచి పాత పథకాలను కూడా సీఎం రేవంతరెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే సోయి రేవంత్ ప్రభుత్వానికి లేదని హరీష్‌రావు విమర్శించారు.తెలంగాణలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. అనేక కొర్రీలు పెట్టి రేవంత్ ప్రభుత్వం రుణమాఫీకి ఎగనామం పెడుతోందని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) వనపర్తిలో హరీష్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ... దేవుళ్లపై ఒట్లు వేసి హామీలు మరిచారని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టిన పాలకుడు.. ఇచ్చిన మాట తప్పితే తెలంగాణకే అరిష్టమని అన్నారు. ఎనముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగ వేతల రేవంత్ రెడ్డి అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు.

## ఆ రెండు రాష్ట్రాల వయోవృద్ధులకు మోదీ క్షమాపణ

నమస్తే హైదరాబాద్ : న్యూఢిల్లీ: రాజకీయ ప్రయోజనాలను ఆశించే ''ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్పశ్చిమబెంగాల్రభుత్వాలు అమలు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తప్పుపట్టారు. ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను 70 ఏళ్ల వయోపరిమితికి తాము విస్తరించినప్పటికీ ఉచిత చికిత్స అందనందుకు ఢిల్లీ, బెంగాల్ వయోవృద్ధులకు ప్రధాని క్షమాపణలు తెలిపారు. 70 ఏళ్లు పైబడిన వారిందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా మంగళవారంనాడిక్కడ ప్రధాని ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యాక్రమాలను, చిన్నారుల వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్‌ను మోదీ ప్రారంభించారు.




## కేసీఆర్ ఉనికి లేకుండా చేయటమే నా టార్గెట్..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఉనికి రాజకీయంగా లేకుండా చేయాలనేది తన అభిమతమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నాలుగు గోడల మధ్య పరిమితమయ్యారంటే అది తన వల్లేనని.. కేటీఆర్‌ను బయటకు తీసుకొచ్చి కేసీఆర్‌ను ఫామ్ హౌసుకే పరిమితం చేశానని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరో సంవత్సర కాలంలో కేసీఆర్ పేరు కనపడకుండా చేస్తాననని తెలిపారు. ఏడాది తరువాత కేసీఆర్ రాజకీయం ముగుస్తుందన్న రేవంత్ రెడ్డి.. తరువాత కేసీఆర్ పేరు కనపడకుండా చేస్తానంటూ చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో పార్టీ వ్యవహారంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. దీపావళి అంటే చిచ్చుబుడ్లు చూస్తామని.. కానీ కేటీఆర్ బావమరిది ఫామ్ హౌస్‌లో సారాబుడ్లు చూస్తున్నామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి పార్టీ అంటే విదేశీ మద్యం, క్యాసినో కాయిన్స్, డ్రగ్స్ ఉంటాయా అంటూ ప్రశ్నించారు. కేటీఆర్, ఆయన బావమరిది పార్టీలు చేసుకోవడానికి ఫామ్ హౌసులు ఉండాలి కానీ.. మూసీ పరిసర ప్రాంత ప్రజలు మాత్రం అక్కడే దుర్భరంగా గడపాలా అంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. మూసీపై అఖిల పక్షానికి సిద్ధమన్న రేవంత్ రెడ్డి.. గండిపేట ఫామ్ హౌసుల్లో బలిసి కొట్టుకుంటున్న వారికి మూసీ ప్రజల కష్టసుఖాలు ఏం తెలుస్తాయంటూ సంచలన కామెంట్లు చేశారు. తాను కోరుకున్నది ప్రజలు తనకు ఇచ్చారు.. వారికేం కావాలో తాను ఇవ్వాలంటూ తెలిపారు. మూసీ పునరుజ్జీవం కోసం లక్షన్నర కోట్లన్నది అబద్ధమని తెలిపారు. మూసీ ప్రజల కష్టసుఖాలు వినేందుకు వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆయన ఏ దేశంలో ఉన్నా అక్రమ వలసదారుడేనని చెప్పుకొచ్చారు. ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావు బయటకు వచ్చాడని తెలిపిన రేవంత్ రెడ్డి.. త్వరలో ఫోన్ ట్యాపింగ్ కేసు కొలిక్కి వస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై కమిషన్లు తేల్చిన తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవస్థలను దుర్వినియోగం చేయనన్నారు.

## పోలీసులకు శుభవార్త.. ఆ నిధుల విడుదల

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను రేవంత్ ప్రభుత్వం భారీ స్థాయిలో విడుదల చేసింది. 182.48 కోట్ల రూపాయల మొత్తాన్ని పోలీస్ సిబ్బందికి మంజూరు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.

## ఇక ఆరోగ్యానికి లేదు ఢోకా.!



నమస్తే హైదరాబాద్ : అక్టోబర్ 29, అంటే ఈ రోజు ధన్తేరస్ పండుగనే కాకుండా ఆయుర్వేద దినోత్సవం కూడా ఈ రోజే జరుపుకుంటారు. ఈ సందర్భంగా దేశంలోని పెద్దలకు ప్రధాని నరేంద్ర మోదీ ఓ పెద్ద కానుక ఇవ్వనున్నారు. 70 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులందరి కోసం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (%ూదీ-్రావీజీూ%)ను ప్రారంభించనున్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అంతేకాకుండా, 70 ఏళ్లు పైబడిన వారందరికీ ఆరోగ్య సేవలను అందించేందుకు ఆయుష్మాన్ భారత్‌ను కూడా విస్తరించనున్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్, వెల్‌నెస్ పట్ల ఉత్సాహం ఉన్న ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.రేపు, ఆయుర్వేద దినోత్సవం నాడు మధ్యాహ్నం 12:30 గంటలకు, ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించిన ముఖ్యమైన పథకాలు ప్రారంభించబడతాయి. ఒక చారిత్రాత్మక తరుణంలో, 70 ఏళ్లు పైబడిన వారందరికీ ఆరోగ్య సంరక్షణ అందించే పథకాన్ని ప్రారంభించడం ద్వారా ఆయుష్మాన్ భారత్‌ను విస్తరిస్తారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్ వెల్‌నెస్ పట్ల మక్కువ ఉన్న వారందరూ రేపటి కార్యక్రమంలో చేరాలని' మోదీ ట్వీట్ చేశారు.

## తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఇప్పటికే కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై అసెంబ్లీలోనూ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం (అక్టోబర్ 29న) రోజున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరుతో ఓ ఫామ్‌ను విడుదల చేసింది. ఈ సర్వేలో భాగంగా.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు సంబంధించిన.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. కుటుంబాల నుంచి అధికారులు సేకరించనున్న వివరాలకు సంబంధించిన ప్రశ్నలను ప్రభుత్వం విడుదల చేసిన ఫామ్‌లో పొందుపరిచారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రెండు పార్టులుగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించనున్నట్టు ఈ ఫామ్ ద్వారా తెలుస్తోంది. పార్టు-1లో.. కుటుంబ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు నమోదు చేసుకోనున్నారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు కుటుంబ యజమానితో ఉన్న రిలేషన్, మతం, కులం, సామాజిక వర్గం, మాతృభాష, ఆధార్ కార్డు వివరాలు సేకరించనున్నారు. వీటితో పాటుగా.. దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారికి సంబంధించి సమాచారం, వైవాహిక స్థితి కూడా నమోదు చేసుకోనున్నారు. మరోవైపు.. విద్యాబ్యాసానికి సంబంధించిన వివరాలను కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఇందులో ఎలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించారు, విద్యార్హతలు, అత్యున్నత విద్య ఏ మాధ్యమంలో చదివారనే వివరాలతో పాటు.. పాఠశాలలో చేరిన నాటికి వయసు, బడి మానేసినట్టయితే అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు.

వీటితో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన ఉద్యోగ, ఉపాధి వివరాలను కూడా ప్రభుత్వం నమోదు చేసుకోనుంది. ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించి

2లో

# తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే.

వివరాలు.. బిజినెస్ అయితే వార్షిక ఆదాయం, రోజువారి వేతన కార్మికులు అయితే ఆ రంగానికి సంబంధించి వివరాలను నమోదు చేసుకోనున్నారు. ఇక కుల వృత్తులు చేస్తున్నట్టయితే.. వాటికి సంబంధించిన వివరాలు కూడా సేకరించనున్నారు. వార్షిక ఆదాయం వివరాలు, పన్ను కడితే వాటికి సంబంధించిన సమచారం, బ్యాంక్ ఆకౌంట్ డిటెయిల్స్ కూడా తీసుకోనున్నారు. వీటితో పాటు కుటుంబానికి ఉన్న భూముల వివరాలు కూడా ప్రభుత్వం సేకరించనుంది. ధరణి పాస్ బుక్ ఉన్నట్టయితే దాని నెంబర్, ఆ భూమిని ఏ రూపంలో పొందారు, భూమి ఏ రకం.. వ్యవసాయ భూమి అయితే దానికి సాగు నీటి వనరు ఏంటీ.. ఒకవేళ కౌలు భూమిలో పంట సాగు చేస్తున్నట్టయితే.. దానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. దీంతో పాటు.. రిజర్వేషన్, దానికి సంబంధించిన ప్రయోజనాలు ఇతర వివరాలు కూడా సేకరించనున్నారు. మరోవైపు.. ఆ కుటుంభ సభ్యులు రాజకీయ నేపథ్యం గురించి కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఒకేవేళ కుటుంబంలో ఎవరైనా వలస కార్మికులు ఉంటే వాళ్లకు సంబంధించిన వివరాలు కూడా అధికారులు నమోదు చేసుకోనున్నారు.

ఇక పార్టు-2లో కుటుంబానికి ఉన్న అప్పులు, ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి పొందారు.. లాంటి వివరాలతో పాటు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో పాల్గొన్నారా..? పశుసంపద వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహానికి సంబంధించిన వివరాలు, తాగునీటి వనరులు, వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం లాంటి వివరాలను అధికారులు సేకరించనున్నట్టుగా.. విడుదల చేసిన ఫామ్ ద్వారా తెలుస్తోంది

## సమస్యల పరిష్కారానికి వినతిపత్రం



కాజిపేట్ అక్టోబర్ 29 (నమస్తే హైదరాబాద్ ) భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ అంజయ్య భవన్ కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్, అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ ని టిబిఎన్ఆర్కెఎస్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు, అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బస్కే దశరథం లు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని సమస్యల పరిష్కారం కొరకు కార్మిక శాఖ కమిషనర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షులు ఎండి సాదిక్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మగాళ్ళ కృష్ణ, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లెందుల బిక్షపతి, జిల్లా కార్యదర్శి కుంటి భీమయ్య, దానియేలు, రాములు, జాగిల్లపురం రమేష్, కాగితాల రాములు, చాట్ల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలి



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్): తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు, పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకుడు శోభన్, శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ టీచర్లకు సక్రమంగా ప్రతినెల జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. అంగన్ వాడి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. మినీ అంగన్‌వాడి సెంటర్లను ప్రభుత్వం ప్రధాన కేంద్రం గా గుర్తించినప్పటికీ టీచర్లకు రావాల్సిన జీతభత్యాలు సకాలంలో వచ్చే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు అద్దె భవనాలకు ప్రభుత్వం రూ.3 వేలు ఇస్తుంది కానీ హైదరాబాద్ నగరంలో అద్దె భవనాలు రూ.10,000 ఉన్నాయని, మిగిలిన అద్దె డబ్బులు టీచర్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాగా గదుల కిరాయిలను పెంచే విధంగా చూడాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు, మినీ టీచర్లకు డబల్ బెడ్ రూములు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు నాగమణి, శ్రీలత, టీచర్లు లక్ష్మీ, ప్రవీణ ,లక్ష్మీకాంతం, జ్యోతి, ప్రవీణ, తయార్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

# శత సంవత్సరాల సిపిఐని ఆదరించండి

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి




కాజిపేట్ అక్టోబర్ 29 నమస్తే హైదరాబాద్ కాజీపేట : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల మధ్య ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ఉన్న సిపిఐ శత సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం మంద సుమన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారతదేశ స్వాతంత్రం పోరాటంలో సిపిఐ కార్యకర్తలు,నాయకులపై అనేక కుట్రకేసులు బనాయించినా కూడా, జైల్లో పెట్టి చిత్రహింసలు పెట్టినా కూడా స్వాతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ విశ్రమిశ్రమించని పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. అంతరాలు లేకుండా పేదవాడు, ధనికుడు తేడా లేకుండా అందరూ సమానంగా బతకాలని, సమ సమాజ స్థాపన కోసం నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషిస్తూ అనేక సమస్యలను పరిష్కారం చేసిందని, దేశంలో భూస్వాముల చేతుల్లో ఉన్న లక్షలాది ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలని భూ పోరాటాలు చేసిన చరిత్ర మరువలేనిదన్నారు. దేశంలో మతోన్మాదులకు కులోన్మాదులకు వ్యతిరేకంగా ప్రజలు సంతోషంగా శాంతియుతంగా జీవించాలని, అందుకు పాలక పార్టీలు కృషి చేయాలని కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు పార్టీ ప్రజా సంఘాల పేరుతో అనేక జాతాలు నిర్వహించిన చరిత్ర మరువలేనిదన్నారు. ప్రజా ఉద్యమాలకు రథసారథిగా సమస్య ఎక్కడ ఉన్నా రైతుల, కార్మికుల, వ్యవసాయ కూలీల, మహిళలలు, ఉపాధి కోసం, విద్యా వైద్యం కోసం, పరిశ్రమల కోసం, హక్కుల సాధన కోసం నిరంతరం విశ్రమించని పోరాటం సిపిఐ పార్టీ చేస్తున్నదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో నైజాం పాలను గద్ద దించాలని భూస్వాముల చేతిలో ఉన్న లక్షలాది ఎకరాలను పేదలకు పంచాలని అయ్యా నీ బాంచన్ దొర నీ కాల్మొక్త వెట్టిచాకిరి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పిలుపును అందుకని వేలాది గ్రామాలు కదిలి దొరల గడిలను కూల్చి, నైజాం ప్రభుత్వాన్ని నుండి ప్రజల స్వేచ్ఛ వాయువుల కోసం 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు తమ రక్తాన్ని చిందించి పది లక్షల ఎకరాలను భూమిని పేదలకు పంచిందదని, 3000 గ్రామాలను విముక్తి చేసిందని, అంతటి ప్రపంచ చరిత్ర గల తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించడం కోసం పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం దశాబ్ద కాలంగా అధికారంలోకి వచ్చి కొనసాగుతుందని, ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేషన్ పెట్టుబడుదల వ్యవస్థకు అనుకూలంగా దేశంలో ఉన్న ప్రజల సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ లక్షలాది కోట్ల రూపాయలను వారికి రాయితీల పేరు మీద కట్ట బెట్టడాన్ని ప్రజల గమనిస్తున్నారని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతన్న ఆదాయం రెట్టింపు చేస్తామని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, అందరికీ విద్య వైద్యం ఉపాధి అందిస్తామని చెప్పి ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను తెలంగాణ ఏర్పాటు సమయంలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగు గిరిజన యునివర్సిటీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, భారీ పరిశ్రమ ఏర్పాటుకు హామీ ఇచ్చి కేంద్రం...తీవ్ర నిర్లక్ష్యంగా తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సిపిఐని ఆదరించాలని, డిసెంబర్ 10 నుండి 26 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన నగరంలో వాడవాడల జెండా ఆవిష్కరణ చేసుకొని ఒక పండుగ వాతావరణం లాగా జరపాలని అన్నారు. పార్టీని విస్తరించడం కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, మాలోతు శంకర్ నాయక్, రాసమల్ల దీన, కొట్టేపాక రవి, మునగాల ఐలయ్య, పూర్ణచందర్, స్వరూప, లక్ష్మి పద్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ ఆయుర్వేద డే - ధన్వంతరి జయంతి వేడుకలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 29) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం నేషనల్ ఆయుర్వేద డే మరియు ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ధన్వంతరి పూజ ఘనంగా జరిపి, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. డి.విజయేందర్, డా.ప్రణవి, ఆయుష్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి అంబేద్కర్, కారోబార్ శ్రీనివాసా చారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి పిఎసిఎస్ కార్యాలయంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కు ఘన సన్మానం

రైతు సంక్షేమ కమిషన్ దేశానికి ఆదర్శం
రైతు కమిషన్ మెంబర్ గా రైతుల అభివృద్ధికి కృషి చేస్తా
రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు.. చెవిటి వెంకన్న యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికే ఆదర్శంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఉపయోగపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ కమిషన్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ విధి విధానాలు ఇంకా పూర్తిస్థాయిలో రూపొందలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడితోపాటు ఏడుగురు సభ్యులను ప్రభుత్వం నియమించిందని అన్నారు. తనను రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన నియామకని సహకరించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తన శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వందనపు వెంకటేశ్వర్లు,సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, డైరెక్టర్లు రామచంద్రు, రవీందర్ రెడ్డి,యాకయ్య, బిక్షం రెడ్డి, మాజీదు, మాజీ సర్పంచ్ మిర్యాల జనార్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి.....

## ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పీఏసీ చైర్మన్ గాంధీ వినతి



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడలో ఉన్న సర్వే నెంబర్ 149లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని జీఓ నెంబర్ 59ను దుర్వినియోగం చేస్తూ రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ఖాజాగూడలోని సర్వే నంబర్ 27 లో ని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని, సున్నం చెరువును మట్టితో పూడ్చి అక్రమ లే ఔట్ వేసిన భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు నాగపూర్ నమూనా ప్రకారం డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ మెట్రో మార్గం, ఫ్లై ఓవర్ ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని పీఏసీ చైర్మన్ ,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడలో ఉన్న సర్వే నెంబర్ 149లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని జీఓ నెంబర్ 59ను దుర్వినియోగం చేస్తూ ఒక్కొక్కరికి వేలాది గజాల స్థలాన్ని రాసిచ్చేశారని, జీఓ 59ను దుర్వినియోగం చేసిన అధికారులు, ప్రధాన సూత్రధారి పి. సురేందర్ అతని కుటుంబ సభ్యులు బినామిల పేర్ల మీదుగా వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేసుకున్నాడని , చేసుకున్న కొన్ని గంటలలోనే కొన్ని నిర్మాణము సంస్థలకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, 59 %+.ా% కు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేసుకోవడం జరిగిందని, ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఈ తతంగం అంతా నడిపించారని , డాక్యుమెంట్లను, అన్ని ఆధారాలను సమర్పించడం జరిగిందని అన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా 59 %+.ా% కు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేసిన స్థలాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న కోట్లాది రూపాయల వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జాలు చేసి జీఓ 59 కింద రెగ్యులరైజ్ చేశారని, కనీసం స్థల పరిశీలన కూడా లేకుండానే రెవెన్యూ అధికారులు కన్వినియెన్స్ డీడ్ చేశారని అన్నారు. జీఓ 59 నిబంధనలను తుంగలో తొక్కి రాత్రి సమయంలో రెవెన్యూ అధికారులు ఒక్కొక్కరికి వేల గజాల స్థలం రెగ్యులరైజ్ చేశారని, డీడ్ చేసుకున్న వ్యక్తి అదే రోజు రాత్రికి రాత్రే అమ్మేసుకున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల స్థలం చేతులు మారడంలో అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర ఉందని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఖాజాగూడలోని సర్వే నంబర్ 27 లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని, అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువును ఎకరాల కొద్దీ మట్టి పూడ్చి యథేచ్ఛగా కబ్జా చేసి అక్రమ లే ఔట్ లు వేసి కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్ తొలగించి కబ్జాలకు పాల్పడ్డారని, గతంలో అనేక ఫిర్యాదులు చేసినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోలేదని, ఇరిగేషన్ అధికారుల అలసత్వం వలన చెరువు కబ్జాకు గురి అయిందని, తిరిగి చెరువుకు పూర్వ వైభవం వచ్చేలా యథాస్థితికి తీసుకువచ్చి చెరువును సంరక్షించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ భూములను, చెరువులను సంరక్షిస్తామని, డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ మెట్రో మార్గం నిర్మాణంను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నల్ల శ్రీరాములు



దేవర్పుల (నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

# మాదాపూర్ లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ ఫుడ్ కోర్ట్ నుండి యశోద హాస్పిటల్ వరకు, భారత్ పెట్రోల్ పంపు నుండి హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ వరకు రూ. 2.62 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శర్మ, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 29: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు దీపావళి పర్వదినం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య మాట్లాడుతూ... దీపావళి అనగా దీపముల వరస అని మనుష్యులలోని అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని తెలిపారు. దీపావళి రోజున విద్యార్థులందరూ ఒక దీపం వెలిగించాలని ఆ దీపపు వెలుగు మానవత్వంతో సన్మార్గం వైపు దారి చూపే వెలుగు కావాలని అన్నారు. దీపావళికి టాపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ



చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకొని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బాణాసంచ పేల్చి ఆనందోత్సాహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, జీడి అనిల్ కుమార్, గట్టు మాధవి, నిమ్మర బోయిన నవీన, బండారు భవాని, మిట్ట గడుపుల విక్రం, శీలోజ్ రమాదేవి, అబ్బగాని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కదలిరండి ..!

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)

తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రు. 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపాలానే ప్రయత్నాన్ని ఆపినందుకు ఈరోజు ఉదయం 10 గంటలకు దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు సంబరాలు జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ పిలుపునిచ్చారు



# కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుంది

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): జన్వాడ ఫామ్ హౌస్ రెయిడ్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ మీ ఎమ్మెల్యేలేమో జన్వాడ ఫార్మ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేసారు మీరేమో గృహ ప్రవేశం జరిగిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అని ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే డ్రగ్స్ ఆరోపణ మీద ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి ఆ కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంటే కెటిఆర్ అండ్ టీం దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫార్మ్ హౌస్ రెయిడ్ లో దొరికిన కెటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను ఎంక్వయిరీ చేయాలనీ కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పుఒప్పయిపోతుంది అంటే పొరపాటని అన్నారు. కెటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. నిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కండి అన్నారు. ఆ మాట అనే నైతికత మీకుందా ఆ మాట మీ నోట ఎలా వచ్చింది గతంలో ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేసారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేల్ని పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.

# నూతన ఎమ్మార్వో గా ఎం .మహిపాల్ రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) దేవరుప్పుల మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.మహిపాల్ రెడ్డి గతంలోదేవరుప్పుల మండల ఎమ్మార్వోగా పని చేసిన హుస్సేన్ జనగాం కు బదిలయ్యారు ఆయన స్థానంలో బచ్చన్నపేట లో తహశీల్దార్ గా పనిచేసిన మహిపాల్ రెడ్డి దేవర్పులకు మంగళవారం బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

# లక్ష్మాపురం గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 29) మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి పశువులకు మరియు దూడలకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డా.బత్తుల రవి మాట్లాడుతూ 20 గేదెలకు, దూడలకు,పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు వేయడం జరిగిందని, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవో నాగరాజు,ఎల్ఎస్ఏ మురళి,రైతులు మల్లెపాక యల్లయ్య,మల్లెపాక గిరి,శాగంటి రాములు,శాగంటి నవీన్, కుంటపల్లి సతీష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణ



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 29) నాగారం మండల కేంద్రంలో మంగళవారం ఐకెపి కొనుగోలు సెంటర్స్ నిర్వహణ కమిటీ సభ్యులకు మరియు ట్యాబ్ ఆపరేటర్లకు తహసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, ఏవో కృష్ణ కాంత్,సిసి రామయ్య, ఎఈవోలు, ఎమ్మెస్ ప్రెసిడెంట్,కమిటీ సభ్యులు,ట్యాబ్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# బానోత్ మోహన్ కి నివాళు లర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం నల్లకుంట తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ వారి ఇంటి దగ్గరికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు కృష్ణ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 29) నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన సింగారపు సాగర్ (28) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010- 11 సంవత్సరం తన తోటి పదో తరగతి స్నేహితుల బృందం మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం సాగర్ భార్య సింగారపు సౌమ్యకు 30 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 2010-11 పదో తరగతి విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబ సభ్యులకు అండగా తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేత



నమస్తే హైదారాబాద్ (ధర్మసాగర్) ధర్మసాగర్ నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల శ్రీనివాస్ ( తెలంగాణ శీను) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా శ్రీనివాస్ కుటుంబసభ్యులకు అతని మిత్రులు అండగా నిలిచారు. తనతో ఉన్న స్నేహితులు అందరూ కలిసి రూ. 43000ల ఆర్థిక సాయాన్ని శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, మాజీ సర్పంచ్ కడారి రమేష్, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార స్వామి, వల్లపురెడ్డి సందీప్ రెడ్డి, మడికంటి వెంకటయ్య, వక్కల వీరయ్య, గంటే కృష్ణ, వక్కల కరుణాకర్, మోగిలి, తదితరులు పాల్గొన్నారు

# ఈ లక్షణాలు కనిపిస్తే బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం ఉన్నట్టే



%ఉన్నట్టుండి తూలిపడిపోతున్నారా.. రెప్పపాటులోనే కంటి చూపు పోయి అంతా చీకటి అవుతోందా%ౌ%పెదవులు ఓ పక్కికి లాగినట్టు అవుతున్నాయా? అయితే తస్మాత్ జాగ్రత్త? అది బ్రెయిన్ స్ట్రోక్ లక్షణం కావచ్చు. గుండెపోటు వస్తే కాస్త ఆలస్యం అయితే ప్రాణం పోతుంది కానీ%ౌ% బ్రెయిన్ స్ట్రోక్ వస్తె అలా కూడా కాదు. మనిషిని బతికినంత కాలం అంగవైకల్యం భారిన పడేసి%ౌ% మరొకరి మీద ఆధారపడే దీన స్థితికి తీసుకువస్తుంది. అందుకే స్ట్రోక్ లక్షణాలు కనిపిస్తే వెంటనే స్పందించాలంటున్నారు వైద్యులు. ప్రపంచ స్ట్రోక్ డేని పురస్కరించుకుని అసలు స్ట్రోక్ ఎందుకు వస్తుంది. స్ట్రోక్ వచ్చిన విషయాన్ని ఎలా గుర్తించాలి? బ్రెయిన్ స్ట్రోక్ రాకుండా ఏం జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను ఇప్పుడు చూద్దాం.స్ట్రోక్%ౌ% ఈ పదం చెప్తే చాలా మందికి గుండెపోటు గుర్తుకు వస్తుంది. అయితే వాస్తవానికి గుండెపోటుతో సమానంగా బ్రెయిన్ స్ట్రోక్ కూడా ప్రమాదకరమైందే అని చెప్తున్నారు వైద్యులు. బ్రెయిన్ స్ట్రోక్ వస్తే కొన్నిసార్లు ప్రాణం పోతుంది. ఇంకొన్నిసార్లు పక్షవాతం బారినపడతారు. తలలోని రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడి రక్తం సరఫరా నిలిచిపోవటం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. ఒక్కసారి స్ట్రోక్ బారిన పడితే నాలుగు గంటలలోపు సరైన చికిత్స అందించకపోతే మనిషి చనిపోవచ్చు లేదా జీవితకాలం వైకల్యం బారిన పడి మంచానికే పరిమితమవుతుంటారు. అందుకే బ్రెయిన్ స్ట్రోక్‌ని అత్యంత ప్రమాదకారిగా చెబుతుంటారు. శరీరంలోని ఓ చేయి బలహీనంగా అనిపించటం, అడుగువేసేందుకు కాళ్లు సహకరించకపోవటం, ఉన్నపళంగా బ్యాలెన్స్ తప్పి పడిపోతుండటం, కళ్లకు ఏమి కనిపించకుండా చీకట్లు కమ్మటం, మూతి ఓ పక్కకు తిరిగిపోతుండటం వంటివి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు. భారత్ లో ప్రతి నలభై సెకన్లకు ఒకరు బ్రెయిన్ స్ట్రోక్ భారిన పడుతుండగా%ౌ% నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారని పలు నివేదికలు చెబుతున్నాయి. మరణాలకు దారి తీస్తున్న సమస్యల్లో స్ట్రోక్‌ది నాలుగో స్థానం అయినా దీనిపై అవగాహన మాత్రం అంతంత మాత్రమే. గుండె జబ్బులపై ఉన్న అవగాహనలో సగం కూడా బ్రెయిన్ స్ట్రోక్స్‌పై లేకపోవటం బాధాకరమంటున్నారు నిపుణులు.

బ్రెయిన్ స్ట్రోక్స్ లో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. ఇందులో మెదడులోని రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడటం వల్ల వచ్చే స్ట్రోక్. దాదాపు 87 శాతం బ్రెయిన్ స్ట్రోక్‌లు ఇలా రక్తనాళాల్లో అంతరాయం ఏర్పడటం వల్ల వచ్చేవే. రెండోది హిమోరేజిక్ స్ట్రోక్. మెదడులో రక్తస్రావం అయినప్పుడు ఈ తరహా స్ట్రోక్‌లు వస్తాయి. కేవలం 13 శాతం మాత్రమే ఈ తరహా స్ట్రోక్‌లు ఉంటాయి. మనిషి శరీరంలో ఏ అవయవం పనిచేయాలన్నా మెదడు నుంచే సంకేతాలు రావాలి. అలాంటి మెదడు రక్తనాళాల్లో రక్తం సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు మనిషి మరణానికి దారి తీయటం లేదా పక్షవాతంతో కాళ్లు, చేతులు పనిచేయక శాశ్వత వైకల్యానికి దారి తీస్తోంది. దీంతో ఒక్కసారి స్ట్రోక్ బారినపడితే చాలు మనిషి జీవితం పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉంది. వాస్తవానికి బ్రెయిన్ స్ట్రోక్‌కి కారణాలు అనేకం. మెదడులో రక్తం గడ్డకట్టడం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ ప్రధాన కారణాలు కాగా.. కొన్ని రకాల గుండె జబ్బులు, వారసత్వం, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవటం, తీవ్రమైన ఒత్తిడి, నిద్రలేమి, గురక, స్లీప్ అప్నియా వంటి అనేక కారణాలు స్ట్రోక్‌కి దారితీస్తున్నాయి. ఇటీవలే వాతావరణ మార్పులు సైతం స్ట్రోక్‌కి కారణమవుతున్నట్టు నిపుణులు గుర్తించారు. అయితే స్ట్రోక్‌కి సరైన సమయానికి గుర్తిస్తే బాధితులను కాపాడుకునే అవకాశం ఉంది. స్ట్రోక్ భారిన పడిన వారిని ఎంఆర్ఐ, సీటీ స్కాన్ వంటి సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులకు తీసుకువెళ్లి.. టెస్టులు చేసి నాలుగు గంటలలోపే కొన్ని రకాల ఇంజక్షన్లు ఇవ్వటం ద్వారా బాధితులు శాశ్వత వైకల్యం భారిన పడకుండా కాపాడవచ్చు.

# రిలయన్స్ ఫౌండేషన్ దీపావళి గిఫ్ట్ హ్యాంపర్..




దీపావళి అంటే వెలుగుల పండుగ.. ప్రతి ఒక్కరూ ఆనందోత్సహాల నడుమ ఇళ్లు, వాకిళ్లు వెలుగులతో నింపుకుని జరుపుకునే సంతోషాల వేడుక.. ఈ పండుగకు ప్రత్యేకించి అందరూ ఒకరికొకరూ బహుమతులు ఇస్తుంటారు. చాలా కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులు,సిబ్బందికి గిఫ్టులు, బోనస్ వంటివి ఇస్తుంటారు. ఈ క్రమంలోనే రిలయన్స్ ఫౌండేషన్ తమ ఉద్యోగులకు ఇచ్చిన గిఫ్ట్ హ్యాంపర్‌ల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పండగ నేపథ్యంలో అంబానీలు తమ ఉద్యోగులకు ప్రత్యేక దీపావళి బహుమతిని అందించి ఆశ్చర్యపరిచారురిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఈ బహుమతి వీడియోను షేర్ చేశారు. గిఫ్ట్ బాక్స్‌లో "దీపావళి శుభాకాంక్షలు" "శుభ్ దీపావళి" అని ఇంగ్లీష్, హిందీలో రాసి వుంది. వైట్ బాక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, అతని భార్య నీతా అంబానీ, ఆకాష్ అంబానీ, శ్లోకా మెహతా, ఇషా అంబానీ, ఆనంద్ పిరమల్, అనంత్ అంబానీ, రాధిక మర్చంట్, కుటుంబంలోని మనవళ్లు, మనరాళ్ల తరపున శుభాకాంక్షలతో మెసేజ్ కూడా ఉంది. అయితే, మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..